రాగం :

తాళం :

రచన : డా॥ చిల్లర భవానీదేవి

సంగీతం :

గానం :

# 90. సాయి చూపు సోకితే

ప॥ సాయి చూపు సోకితే - శిల కాదది శివలింగం

సాయి పదం తాకితే - ఇల కాదిది వైకుంఠం ॥సాయి॥

చ॥1 పూవయినా పత్రమైనా - గాలైనా గంధమైనా

సాయి సమర్పణమైతే - సార్థక్యం ఆ జన్మ ॥సాయి॥

చ॥2 కనులైనా కలలైనా - పాటయినా పదమైనా

సాయి సమర్పితమైతే - లేదు లేదు మరుజన్మ ॥సాయి॥